PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:42 8.10.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00




# దివాలా ఖజానాపై వరాల భారం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సరైన అవగాహన లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ఎక్కడకు దారితీస్తాయోనన్న ఆందోళన ఇటు ఆర్థిక శాఖ అధికారులను, అటు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను కూడా కలవర పరుస్తున్నది. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అడగని వాడిది పాపంగా వాగ్దానాల వర్షం కురిపిస్తున్నాడు. ఎన్నికల సమయంలోనే ఆయన వేల కోట్ల రూపాయల విలువైన వరాలు ఇచ్చారు. ఒక్క విద్యుత్ బకాయిల మాఫీ పద్దులోనే పదకొండు వందల కోట్ల రూపాయల నష్టం చవిచూసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉచిత విద్యుత్‌కు ఏటా నాలుగు వందల కోట్ల భారం పడుతున్నది. 500కోట్లతో పేదల భూమి అభివృద్ధి పథకం ప్రకటించారు. ఎమ్మెల్యేలకు నియోజక వర్గ స్థాయిలో ఆయన ఉదారంగా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాల విలువ వెయ్యి కోట్లు దాటిందని అంచనా. ఇవికాక రాజీవ్ పల్లెబాటకు వెళ్లినప్పుడల్లా ఎక్కడ ఎవరు ఏ కోరిక కోరినా తడుముకోకుండా తీరుస్తానని ప్రకటన చేస్తున్నాడు. తనకు వచ్చే వేలాది అర్జీల విషయంలోనూ అదే ఉదార వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఈ మంజూరు ప్రతిపాదనలన్నీ ఆర్థిక శాఖకు వస్తున్నాయి. వాటిని తిరస్కరిస్తే ముఖ్యమంత్రి మాటకు విలువ లేకుండా పోతుంది. పరిపాలనా పర అనుమతులు మంజూరు చేయాలంటే ఖజానాలో డబ్బు లేదు. ఏమి చేయాలో పాలుపోక తల పట్టుకుని కూర్చొని వున్నాడు ఆర్థిక మంత్రి రోశయ్య గారు.

**పల్లెబాటలో రాజశేఖరరెడ్డి ఇస్తున్న వాగ్దానాలను అమలు చేయడమెట్లో తెలియక ఆర్థిక శాఖ అధికారులు జుట్లు పీక్కొంటున్నారు; పరిస్థితి ఇట్లానే కొనసాగితే ప్రభుత్వం కష్టాలలో పడడమే కాదు, పార్టీ కూడా భ్రష్టుపట్టి పోతుందని కాంగ్రెస్‌వాదుల భయం.**

నిజానికి రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చేసరికి ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా ఖాళీ చేసి వెళ్లారు చంద్రబాబు. పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం 18వేల 200 కోట్లు మాత్రమే. కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణా ఖర్చులకు 12వేల 600 కోట్లు ఖర్చు అవుతున్నాయి; చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ చెల్లింపులకు 6వేల 700 కోట్లు కావాలి. వీటిలో ఏ పద్దును కూడా వాయిదా వేయడానికి వీలు పడదు. జీతాలు ఇవ్వక పోయినా; వడ్డీ, అప్పుల వాయిదాలు చెల్లించక పోయినా రాష్ట్రం దివాళా తీసినట్లు ప్రకటిస్తుంది రిజర్వు బ్యాంకు. అదే జరిగితే రాష్ట్రం భవిష్యత్తు గోవిందా కొట్టినట్లే లెక్క. కేంద్ర ప్రభుత్వము, కొన్ని విదేశీ సంస్థలు వివిధ పథకాలకు ఇస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి తప్ప, తనకు తానుగా ఏ ఒక్క పథకాన్నీ అమలు చేసే పరిస్థితిలో లేదు రాష్ట్ర ప్రభుత్వం. నిజానికి కేంద్ర పథకాలకు చెల్లించవలసిన రాష్ట్ర వాటాకు డబ్బు లేక వేలాది కోట్ల రూపా

తరువాయి 7వ పేజీలో




లక్ష రూపాయలచెక్కును ముఖ్యమంత్రికి అందజేస్తున్న
ఎ.పి.హౌసింగ్ ఫెడరేషన్ వైస్ ఛేర్మన్ శ్రీ కావేరి బాలచంద్రారెడ్డి

## కావేరి బాలచంద్రారెడ్డికి అభినందనలు

రైతుల కన్నీళ్లు తుడిచి
రైతన్నల కళ్లల్లో వెలుగులు నింపిన ఉచిత విద్యుత్ పథకం
వై.ఎస్. కీర్తి కిరీటంలో ఆచంద్రార్కం
నిలిచి వుండే బృహత్తర కార్యక్రమం
ఈ సత్కార్యానికి ముఖ్యమంత్రి సహాయనిధికి
నెల్లూరులో జరిగిన పల్లెబాట బహిరంగ సభలో
ఆనం సోదరుల నేతృత్వంలో
ఒక లక్షరూపాయలు విరాళం అందజేసి
తన వదాన్యతను చాటుకొన్న
కావేరి బాలచంద్రారెడ్డికి శుభాభినందనలు.
ఆయన దాతృత్వం మరెందరికో స్ఫూర్తిదాయకం
కావాలని కోరుకుంటున్నాము.

| | | | | |
|---|---|---|---|---|
| **కె.రఘునాధరావు**<br>ఛేర్మన్<br>ఎ.పి.హౌసింగ్ ఫెడరేషన్ | **టి.శ్రీనివాసులు**<br>అడిషనల్ రిజిస్ట్రార్ & మేనేజింగ్ డైరెక్టర్<br>ఎ.పి.హౌసింగ్ ఫెడరేషన్ | **వై.గోపాలరెడ్డి**<br>జనరల్ మేనేజర్<br>ఎ.పి.హౌసింగ్ ఫెడరేషన్ | **కె.నవనీతరావు, B.E.,**<br>బిల్డర్<br>హైదరాబాద్ | **వి.మోహనరెడ్డి**<br>మారుతి మోటార్స్,<br>నెల్లూరు |
| **వై.యదుభూషణరెడ్డి**<br>కోఆపరేటివ్ ఆఫీసర్,<br>పులివెందుల | **చల్లా వెంకట రమణారెడ్డి**<br>సి.వి.ఆర్.రియల్ ఎస్టేట్<br>బాలాజీనగర్, నెల్లూరు | **పాలుగుండ్ల మాలకొండారెడ్డి**<br>ఫైనాన్సియర్<br>సరస్వతినగర్, నెల్లూరు | **ఎస్.కె.జాఫర్**<br>సర్వేయర్,<br>జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, నెల్లూరు | **మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి**<br>అడ్వకేట్<br>శాంతినగర్, నెల్లూరు |

| | | | |
|---|---|---|---|
| **కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**<br>మాజీ పిసిసి ప్రచార కార్యదర్శి, నెల్లూరు | **దువ్వూరు శ్రీధర్‌రెడ్డి**<br>నెల్లూరు | **డా॥ టి.వి.సుబ్రహ్మణ్యం**<br>కాకర్లవారివీధి, నెల్లూరు | **గుండాల మధుసూధనరెడ్డి**<br>ఫైనాన్సియర్, నలందా అపార్ట్‌మెంట్, నెల్లూరు |

జిల్లా వార్తలు

## నీళ్ల పేరుతో స్వాహా

తాగునీటి సమస్యను సాకుగా చూపి ట్యాంకర్ల పేరిట ఆత్మకూరులో నిధులు స్వాహా చేశారు. ఆత్మకూరులో వేసవిలో మంచినీటి సమస్య తీవ్రంగా వుండడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయమని కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ బాధ్యతను సర్పంచ్ తనకు అనుకూలమైన కాంట్రాక్టర్ వెంకట సుబ్బారెడ్డికి ధారాదత్తం చేశారు. మే నెల నుంచి ఆయన తాగునీటి సరఫరా చేయకుండానే నెలకు 51,660 రూపాయల లెక్కన రెవెన్యూ కార్యాలయం

### ఆత్మకూరులో అన్యాయం

నుంచి కలెక్టర్ కార్యాలయానికి బిల్లులు పంపారు. జనం నోర్లు ఎండబెట్టి ఈ నిధులు మంజూరుకు శాసనసభ్యుడు లక్ష్మయ్య నాయుడు మద్దతు కూడా వుందన్న ప్రచారం వుంది. ఈ వ్యవహారమై దర్యాప్తుకు ఆదేశాలిస్తే విషయాలన్నీ బయట పడతాయి.

## ఎమ్మెల్యేకు మింగుడు పడని బుచ్చి ఎంపిపి

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్నట్లు బుచ్చిరెడ్డిపాళెం ఎంపిపి పదవి ఎన్నిక అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధనరెడ్డికి తలబొప్పి కట్టేలా చేస్తుంది. ఈ పదవి పుణ్యమా అని బుచ్చిరెడ్డిపాళెం కాంగ్రెస్

కొరవ 8వ పేజీలో

# అవినీతికి 'కావలి' దార్లు

మరో మూడు నెలల్లో కావలి మునిసిపాలిటి పదవీ కాలం ముగియనుండడంతో అందరికీ అవినీతి యావ జాస్తయ్యింది. రోడ్లు ఊడ్చే చిరుద్యోగి నుంచి పెత్తనం చేసే ఛైర్మన్ దాకా అంతా దోపిడీకి దిగుతున్నారు. ప్రతి చిన్న పనికి దండకాలు చేస్తున్నారు. గతంలో మొత్తం మునిసిపల్ వ్యవహారాలను ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి ఒంటి చేత్తో నడిపించేవారు. ప్రస్తుతం ఏకంగా ఆయనే దండకాలకు పాల్పడుతుండడంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు లబోదిబోమంటున్నారు. మునిసిపాలిటీలోని రెండు పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా వుండగా ఛైర్మన్ గుట్టుగా అమ్మేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్యోగాల కోసం 72 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వీరికి వ్రాత పరీక్ష, ఎటువంటి ఇంటర్వ్యూగాని నిర్వహించలేదు. కౌన్సిల్‌లోని నియామకపు కమిటీకి గాని, అడ్మినిస్ట్రేటివ్ కమిటీకి సైతం తెలియనివ్వకుండా ఈ నియామకాలను చేశారని, దీనికి గాను ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి 5లక్షలు తీసుకున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ వ్యవహారం యిలా వుండగానే మునిసిపల్ స్థాయి సంఘం కమిటీలను అకస్మాత్తుగా గ్రంధి రద్దు చేశారు. నూతన కమిటీలను వేశారు. దీనికి కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు "రాజీ" పడగా ఇద్దరు వ్యతిరేకించారు. దీనితో ఖంగుతిన్న యానాదిశెట్టి కమిటీలు ఏర్పడడం కోసం ముగ్గురు దేశం కౌన్సిలర్లతో బేరం కుదుర్చుకున్నారు. కొత్త కమిటీల నేతృత్వంలో ఉద్యోగాలు తన వారికి యివ్వడానికి ఛైర్మన్ రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం మరికొన్ని ఉద్యోగాలకు నియామకాలు జరపాల్సి వుండగా, పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరూ సమైక్యంగా దోపిడీ మార్గాన్ని ఎంచుకొన్నారు. మునిసిపల్ ఉద్యోగులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత ఆరు నెలలుగా కావలికి కమీషనర్ వున్నా లేనట్లేననాలి. వివిధ కారణాల దృష్ట్యా కమీషనర్ సెలవులో వున్నారు. దీనితో పరిపాలన గందరగోళంగా తయారైంది. చివరికి రోడ్లు శుభ్రం చేయాలంటే క్రింది స్థాయి సిబ్బంది సైతం డబ్బులు యిస్తేనే ఊడుస్తాం అని ఖరాకండిగా చెప్తున్నారు. ప్రజలే మేస్త్రీల వద్దకు వెళ్లి బతిమాలి పిల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గూడూరు నుంచి కావలికి వస్తున్న కమీషనర్ అయినా ఈ వ్యవహారాలన్నింటినీ చక్కబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## డి.టి.కి లంచాల డ్యూటీ

బుచ్చిరెడ్డిపాళెం సర్కిల్ పరిధిలోని రేషన్‌షాపుల మీద ఎన్‌ఫోర్స్‌మెంటు డిప్యూటీ తహసిల్దార్ అవినీతి తాకిడి ఎక్కువైంది. ఆయన రేషన్ షాపులో అడుగు పెడితే 250, ఏదైనా అవకతవకలు కనిపిస్తే ఐదు వందల రూపాయలు డీలర్లు చెల్లించుకోవాలి. బుచ్చిరెడ్డిపాళెం, సంగం, దగదర్తి మండలాల పరిధిలోని రేషన్‌షాపులను తనిఖీ చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంటు డిటిని ప్రభుత్వం నియమించింది. ఈ డిటి పని రేషన్‌షాపుల నుంచి ప్రజలకు సరకులు ఎలా అందుతున్నాయి, ఎలాంటి అవకతవకలు జరుగుతున్నాయనే విషయం పరిశీలించి ప్రతి నెలా

కొరవ 8వ పేజీలో

## గుండె, క్యాన్సర్‌కు ప్రభుత్వ చికిత్స

రాష్ట్రంలో గుండెజబ్బులు, క్యాన్సర్ వ్యాధులు నయం చేసేందుకు అవసరమైన వైద్య సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి చెప్పారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని కనుపూరు ముత్యాలమ్మకు ప్రత్యేక పూజ చేయించను వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 6,300 మంది పేదలు

కొరవ 7వ పేజీలో

## మంచిపేరు తెండి

జిల్లా యంత్రాంగం జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుక రావాలని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. 5తేది వెలుగు కార్యాలయంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిపారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం సక్రమంగా లేదని రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ముఖ్య

### అధికారులకు సిఎం సలహా

మంత్రి స్పందించి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను, అధికారులను వారానికోరోజు ఏదైనా ఒక హాస్టల్‌లో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేయమన్నారు. వారితోపాటు రాత్రి వుండడం వంటి కార్యక్రమాలు చేసి వారి స్థితిగతులను తెలుసుకొని అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలో ఏడాదిగా భూసేకరణ పనులు సర్వేయర్లు లేక నత్తనడకన నడుస్తున్నాయని ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి చెప్పారు. వెలుగు శాఖలో 25 మంది సర్వేయర్లకు శిక్షణ ఇచ్చామని వీరిని తెలుగుగంగ భూసేకరణకు వినియోగిస్తామని కలెక్టర్ ముఖ్యమంత్రికి సర్ది చెప్పారు. ఉదయగిరి నియో

కొరవ 11వ పేజీలో




